# మగపేరంటం

**రోహిణి**

**ఎప్పుడన్నా గమనించారా? ఆడ వాళ్ల పేరంటం ఒక పట్టాన తెమలదు. ఓపిగ్గా ఎంత సేపైనా కూర్చుని, ఎవరు ఎన్ని పాటలు పాడినా విని, హారతి, తాంబూలం వగైరా అయ్యాక కాని కదలరు. ఇది ఆడాళ్ల సంగతి.**

ఇక మగాళ్లు అంత ఓర్పుతో ఒకే చోట కూర్చునే సందర్భాలు నాకు తెలిసి మూడు! ఒకటి మనసైన అమ్మాయితో, రెండు మందు కొట్టేప్పుడు, మూడు పేకాటలో. మొదటి రెండు సందర్భాలూ అనుభవమే కానీ, మూడోది మటుకు ఈ మధ్యే తెలిసింది.

* * *

ఆ రోజు పెందలాడే లేచి, స్నానం చేసి తొమ్మిదిన్నరకల్లా బయటి కొచ్చాను. ఫ్రెండ్స్ ఎవరూ కనబడ లేదు. ఉన్నదే నలుగురు స్నేహితులు నాకు. పొద్దున్నే కలవటం అలవాటు మాకు వీలున్నప్పుడల్లా. చౌరస్తాలో టీ స్టాల్ ఒకటుంది. అక్కడ చేరి దమ్ము కొడుతూ ఆనంది స్తుంటాం, దారే పోయే అమ్మాయిలను చూస్తూ!

చిరాగ్గా నిల్చున్న నన్ను చూసి కాసేపటికి టీ స్టాల్ అతను చెప్పాడు వీళ్లు నలుగురూ పేకాటకు పోయారని. క్రితం రోజు సాయంత్రం పక్కన ఉన్న పాన్ షాపులో సెకెండ్ హాండ్ కార్డ్స్ కొనుక్కెళ్లారట!

అనుకున్నా ముందే. ఆడటం తెలిసినా కార్డ్స్ అంటే విసుగు నాకు. రంగుల కార్డ్ బోర్డు ముక్కలు చూస్తూ గంటలు గంటలు కూర్చోడంలో ఏం ఆనందం ఉందో తెలీదు! ఎంత గెలిస్తే అంతా ఓడతాం చివరికి! నిరుద్యోగులం కనక పెద్ద స్టేకులు ఎలానూ ఆడము.

ఇలా మనసులో అనుకుంటూ ఇంటికి వెళ్దామని నాలుగు అడుగులు వెయ్యగానే ప్రసాద్ కనిపించాడు, ఆయాసంతో రొప్పుతూ సైకిల్ మీద. నన్ను చూడగానే సైకిల్ ఆపి "అమ్మయ్య! దొరికావ్‌రా శరత్! మీ ఇంటికెళ్లి వస్తున్నా" అన్నాడు.

"ఏమైంది?" అన్నిను ఆశ్చర్యంగా.

"ఏం లేదు మామా! రాత్రంతా కార్డ్స్ ఆడాం అయిదుగురం. పొద్దున్నే సుబ్బారావ్ గాడు దొబ్బేశాడు ఇంటి కెళ్లాలని. చెయ్యి తక్కువైంది. నువ్వొస్తే అయిదుగురం అవుతాం మళ్లీ. ఒక్క పూల్ ఆడే లోపల సుబ్బిగాడొచ్చేస్తాడు. నువ్వెళ్లచ్చు కావాలంటే" అన్నాడు ప్రసాద్.

"ఎంతకు?" అన్నాను, వాడి మొహం చూస్తే కాదు అనాలనిపించక.

"పాతికలు."


"అమ్మో! నా వల్ల కాదు!" అన్నాను.

"జోకు లెయ్యకు!" అన్నాడుఏ ప్రసాద్.

"నిజం గురూ! నువ్వే చూడు కావాలంటే" అని పర్స్ చూపించాను. పది రూపాయల చిల్లర ఉంది నా పర్సులో, వంద కాక. చివరి వంద నోటు ఎట్టి పరిస్థితిలోనూ మార్చనని వాడికి తెలుసు.

కాసేపు తటపటాయించి, "సరే పది పెట్టు, మిగతా పదిహేను నేను ఫైనాన్స్ పెడతాను ఒక సారికి" అన్నాడు ప్రసాద్.

పొట్ట చెక్కలయ్యే నవ్వొచ్చింది నాకు. పెదాలు బిగపెట్టి తలూపాను. ఊరంతా తిరిగి వెతికింది



కాక, ఎదురు డబ్బిచ్చి మరీ ఆడిస్తున్నాడు. వీడి పిచ్చి కూలా!

సైకిల్ మీద ఇద్దరం వెళ్తుంటే చిన్న సందేహ మొచ్చి అడిగాను "అవునూ, ఎవరైనా రాత్రి ఇంట్లో నిద్ర పోయి ఉదయం బయటి కొస్తారు. సుబ్బిగా డేంటి, రాత్రంతా ఆడిన వాడు పొద్దున్నే రాక పోతే తిడతారనా ఇంటి కెళ్లి పోయాడు? రాత్రంతా కనపడక పోతే తిట్టరూ, పొద్దున్నే కనపడక పోతే తిట్టే వాళ్లు?" అని.

"అదా? అసలు మనోడు ఇల్లు

## ఫలితం!

మార్కెట్లో కూరలు కొంటున్న పరంధామయ్యని "బాగున్నావా?" అని పలకరించా డో బిచ్చగాడు. బిచ్చగాణ్ణి తేరిపార చూసిన పరంధామయ్య ఆశ్చర్యపోతూ - "రామలింగయ్యా! నువ్వేనా...ఏమి టీ అవతారం?" అని అడిగాడు.

"రామా కృష్ణా అంటూ కూర్చోవా లనిపించి పిల్లలకు ఆస్తిపాస్తులు పంచి ఇచ్చాను. దాని ఫలితం!" అన్నాడు రామలింగయ్య.

**చిదానందం**

వదిలినట్టే తెలీదు ఇంట్లో వాళ్లకు. అందరూ వరండాలో పడుకుంటే వీ డొక్కడూ డాబా మీద పడుకుంటాడు. మిగతా వాళ్ల నిద్ర పోగానే డాబా దిగి వచ్చేస్తాడు. మెట్ల మీంచి దిగడు. వెనక నుంచీ నిచ్చెన వేసుకు దిగుతాడు. పొద్దున్నే ఎవరూ లేవక ముందే వచ్చి డాబా ఎక్కే స్తాడు" అన్నాడు ప్రసాద్.

"అమ్మ వీడు దేశాన్ని దొబ్బే రకం గురూ!" అన్నాను ఒక రకమైన ఆరాధనతో.

"ఇదేం చూశావ్? ఇంకా చాలా ఉన్నాయ్ మనోడు చేసినవి" అన్నాడు ప్రసాద్. అవన్నీ కూడా చెప్పేసే వాడే కానీ ఈ లోపల రూమ్ వచ్చేసింది.

సైకిల్ దిగి రూమ్ కేసి చూస్తూ ఒక క్షణం నిల్చున్నాను. బాగుంది. ముందు నుంచి మెట్లు, పైన ఒక్క గది. గేటు తీసి లోపలి కెళ్లాం ఇద్దరం. సైకిల్ ఒక పక్కన పెట్టి మెట్లెక్కి తలుపు తట్టగానే తెరిచారు. మా కోసమే చూస్తున్నారు మరి!

"వెల్ కమ్!" అన్నాడు కృష్ణకాంత్ తలుపు తీసి పక్కకు జరిగి దారి ఇస్తూ.

షూస్ విప్పుతూ గది చుట్టూ పరికించి చూశాను. మామూలే! చిన్న గది. నేల మీద దుప్పటి పరిచి ఉంది. చుట్టూ సిగరెట్ పీకలు. ఒక పక్కన టేబుల్ ఫాన్. షెల్ఫ్‌లో పుస్తకాలు, గుడ్డలు. ఒక మూల కట్టిన నైలాన్ తాడు మీద అండర్ వేర్లు, టవల్సు. మాకు తలుపు తీసి కృష్ణకాంత్ ఒక మూల చేరగిల పడ్డాడు. మరొక వైపు రాజారావ్ అనే ఇంకో ఫ్రెండు నిస్త్రాణగా అంపశయ్య మీద భీష్ముడి లాగా దుప్పటి మీద పడుకొని గది కప్పు కేసి చూస్తున్నాడు. వీళ్ల వాలకం చూస్తే, ఈ దుప్పటి మీదే ఆడి, నిద్ర పోయి, లేవగానే మళ్లీ ఆడటానికి తయారైనట్టుంది. కుర్చీలున్నా కూడా నేల మీద దుప్పటి పరిచి మాత్రమే ఎందుకు పేకాడతారో తెలిసింది. దుప్పటి మీదైతే నిద్ర కూరుకు వచ్చే దాకా ఆడి పడి పోవచ్చు.

ఇంతలో గదిలో మరొక పక్క పద్మాసనం వేసి కూర్చుని, నిశ్శబ్దంగా పెదవులు కదిలిస్తూ, ఒక చేతిలో పేక ముక్కల కట్ట నుంచి ఒక్కొక్కటే తీసి తనకీ, మరో అదృశ్య శక్తికీ ఆనందంగా పంచుతున్న మనిషి తలెత్తి మమ్మల్ని చూసి నవ్వాడు. వార్నీ, అంకారావు! అదీ సంగతి! ఉన్నట్టుండి మా జనం ఈ కార్యక్రమం ఎందుకు పెట్టారా అనుకున్నాను.

అంకారావు మాకు ఏడెనిమి దేళ్ల సీనియర్. అతను ఏమిటి, ఎప్పుడు చదివాడో తెలీదు. చదువుకున్న వాడిలాగే కనిపిస్తాడు. తండ్రి పేరున్న డాక్టర్. అంకారావు మటుకు ఏమీ కాడు. నా స్మృతిపథంలో అతను ఒక పని చేయడం కానీ, పరీక్ష రాయడం కానీ ఎరగను. అతనికి లేని అలవాటు లేదు. కాని ఈ మధ్య ఇంట్లో పాకెట్ మనీ కట్ చేసినట్టుంది. గింజుకుంటున్నాడు. ఏమైతేనేం, అందరికీ తెలిసిన మనిషి. ఇతిహాసపు చీకటికోణాలు చూసిన మనిషి.

అంకారావుకు పేక పిచ్చి. ఎవరొచ్చి ఎంతకి ఆడదామన్నా ఓకే అనేస్తాడు. నలుగురు కలిసి ఆడదాం అంటే తనే రూమ్ సెట్ చేసి, కార్డ్స్ కొని తెచ్చి పంచి ఆడిస్తాడు. ఇతరత్రా సిల్లీగా నవ్వుతుంటాడు కానీ పేకాటలో కూర్చుంటే సీరియస్‌గా ఉంటాడు. అంతా పద్ధతిగా జరగాలి. అంతే కాదు, పేకాటలో ఎంత బాకీ పడ్డా నిజాయితీగా తీర్చేస్తాడు. విడిగా అతని కిచ్చిన డబ్బు, గోడ క్కొట్టిన సున్నమే!

* * *

"ఇక మొదలెట్టండ్రా, శరత్ గాడొచ్చాడు!" అన్నాడు ప్రసాద్.

అంకారావు మొహం కళకళలాడి పోయింది. వెంటనే కార్డ్స్ అన్నీ కలిపి షఫిల్ చేయటం మొదలెట్టాడు. కలుపుతుంటే వచ్చే శబ్దం చెవికి ఇంపుగా ఉంది. పేకల చప్పుడే ప్రణవనాదం అంకారావుకు! అలా కాసేపు కలిపి మూడు సార్లు కలైరేసి సెట్ మొత్తం దుప్పటి మీద పరిచాడు. అతని అర చేతి లోంచి కుబుసం విడిచిన పాములాగా పేక ముక్కలు బయటి కొచ్చాయ్. తలా ఒక కార్డు తీసి వెనక్కి తిప్పాం. నాకు రాజు, ప్రసాద్‌కు జోకరు. రాజు కంటె పై ముక్కలు ఎవరికీ రాలేదు. ఇంతలో అంకారావు హడావిడి మొదలైంది.

"రేయ్! ఆ దుప్పటి సరిగ్గా లాగండి మడతలు లేకుండా! దిండ్లు తీసి పక్కన పెట్టండి. సరిగ్గా కూర్చోండి. ఆ నోట్ బుక్కు, పెన్ను తీసుకుని పేర్లు రాసి పెట్టు కృష్ణా! హయ్యెస్ట్ ఎవరు? శరత్ గాడా? శరత్, నువ్వెక్కడ కూర్చుంటావో సెలెక్ట్ చేసుకో. ప్రసాద్, నువ్వు లీస్టు కదా. శరత్‌కు ఎడం వైపు కూర్చో. డబ్బు తీసి హయ్యెస్ట్ చేతిలో కలపండి. ఇదిగో గురూ నా పాతిక. ఇక పూల్ 250కి. డ్రాప్ చేస్తే పాతిక. ఫుల్ కౌంట్ 50. పూల్‌లో ఉన్న డబ్బు నూట పాతిక కార్డ్స్ సెట్ పది రూపాయలకు కొన్నాం. తలా రెండు రూపాయలు కట్ చేద్దాం. పండి పోయిన వాడు మళ్లీ రావాలంటే ఇంకో పాతిక ఇవ్వాలి! మిగతా నలుగురిలో ఎక్కువ కౌంట్ ఎవరికి పూలో వాడి కౌంట్ ఇస్తారు. అబ్బాయ్! అవీ రూల్సు. ఇక పంచండి!"

ప్రసాద్ అన్నాడు 'మా హాస్టల్‌లో రీజాయినింగ్‌కు మొదట ఇచ్చిన దాంట్లో సగమే ఇస్తారు.'

"ఇవన్నీ ఏంటంటే ప్రసాదూ, ఒక్కొక్క చోట మారుతూ ఉంటాయి. అసలు పెద్ద క్లబ్బుల్లో ఇలా పూల్ అనేదే ఆడరు తెలుసా? అంతా జాక్ పాట్లే! ఈ పూల్ టైపు రమ్మీకి ఒక కరెక్ట్ రూల్సే లేవు. ఆడేవాళ్లు నలుగురూ ఒప్పుకున్నవే రూల్సు!" అన్నాడు అంకారావు. జాక్ పాట్ అంటున్నప్పుడు అంకారావు కళ్లు తన్మయత్వంతో మూసుకు పోయాయ్. అంకారావు ఊహ ప్రకారం స్వర్గంలో ఎల్లప్పుడూ జాక్ పాట్లు ఆడుతుంటారు.

సరే, ఆట మొదలెట్టాం. ముందే చెప్పినట్లు ఈ ఆట మీద ఆసక్తి లేదు నాకు. నే వదిలిన ముక్క పక్క వాడు రెండు సార్లు ఎత్తుకున్నాడు. అంకారావుకు కోపం వచ్చింది. "ఇంకెందుకు? వాడికే ముక్క కావాలో కనుక్కొని కొట్టు!" అన్నాడు.

అంకారావు బాధ చూసి నాకూ బాధేసింది. మరి కాస్సేపటికి నేను సీల్ చెయ్యా ల్సొచ్చింది. అలవాటు లేదు కనక నాకు కత్తెర వెయ్యగానే పేక ముక్కలు వంగి పోయినాయ్. అంకారావు రెచ్చి పోయాడు.

"రేయ్ శరత్! నాలుగు పేక ముక్కలు కత్తెరేసి పంచ లేదు గాని ఎందుకురా నువ్వు? ఆ సెట్ తీసి పక్కన పడేయ్. ప్రసాద్ కొత్త సెట్ తెచ్చాను ఇందాక. ఆ షెల్ఫ్‌లో ఉంది తీసుకురా!" అన్నాడు.

షెల్ఫ్‌లోనుంచి పేక సెట్ తీశాడు ప్రసాద్, సీల్డ్ పేక! సాధారణంగా స్టూడెంటు కుర్రాళ్లు సెకండ్ హాండు పేకలతో ఆడతారు. క్లబ్బుల్లో

ఆడే వాళ్లు ఒక సెట్‌తో ఎక్కువ సేపు ఆడరు. కొం చెం నలగంగానే అవతల పడేస్తారు. ఎందుకంటే ఆ ముక్కల మీద పడే చిన్న చిన్న మడతలను బట్టి ముక్కను గుర్తు పట్టగల మహాత్ములుంటారు. సెకండ్ హాండ్ కింద అమ్మేస్తారు అందుకని.

కనుక సీల్డ్ పేక ప్రసాద్ జీవితంలో అరుదైనది. హేలీ తోక చుక్క లాటిది. అలా సరి కొత్త పేక ముక్కలు కనపడగానే పరవశించి పోయాడు మా ప్రసాద్. "గురూ! సీల్డ్ పేక తెచ్చావా? బాగుంది" అన్నాడు. వాడి కళ్లు మెరుస్తున్నాయ్.

"ఆమె కన్నులలో అనంతాంబరపు నీలి నీడలు కలవు" అన్నారు కృష్ణశాస్త్రి గారు. మా ప్రసాద్ గాడి కళ్లల్లో పేక నీడలు కనిపించాయ్ ఆ క్షణం, నాకు.

ప్రసాద్ ఆ ముక్కలు కాసేపు ఆనందంగా తడిమి మొహానికి దగ్గరగా చేర్చుకుని సున్నితంగా వాసన చూశాడు. నేను కూడా అంతే! కొత్త పుస్తకం నుంచి వచ్చే వాసన, వర్షం మొదలైన వెంటనే వచ్చే మట్టి వాసన నాకు చాలా ఇష్టం. ఎవరి పిచ్చి వాళ్ల కానందం మరి!

అందరూ అంకారావును మెచ్చుకున్నారు. అంకారావు చెలరేగి పోయాడు.

"ఒరే! మీరీ శరత్ గాణ్ని తీసుకు రావడానికి వెళ్లి నప్పుడే అనుకున్నా నేను. వీడు పేక ముక్కలు పాడు చేయడమో, ఇలాంటిదేదో చేస్తాడని నాకు తెలుసు. అందుకే ప్రసాద్ వెళ్లగానే నేనూ బయటి కెళ్లి కొత్త పేకలు కొనుక్కొచ్చా. శరత్! ఇప్పుడైనా పోయిందేం లేదు. ఈ సారి నువ్వు డ్రాప్ చెయ్యగానే పాత పేక తీసుకుని ఆ మూల కూర్చో! పేక కలపడం, కత్తెర వెయ్యడం. డీల్ చెయ్యడం ప్రాక్టీస్ చెయ్యి!" అన్నాడు.

అంకారావు ముందు చూపును అందరూ అభినందించారు. అంకారావు తలూపుతూ, మాట్లాడుతూనే పేకలు పంచుతున్నాడు. ఇక్కడ అంకారావు పేక ముక్కలు పంచడం గురించి చెప్పాలి. సాధారణంగా ఎవరన్నా పేక ముక్కలు డీల్ చేస్తున్నప్పుడు మాట్లాడరు. ఎవరికి ఎన్ని ముక్కలు పంచామో గుర్తుంచుకోవాలి. కానీ అంకారావుకు అలాంటి అవసరంలేదు. మాట్లాడుతూనే డీల్ చెయ్యగలడు. అతనిది పేకాత్మ!

✱ ✱ ✱

ఇదిలా ఉండగా రాజు గాడొచ్చాడు. తల నొప్పి బామ్ సీసా తీసి పక్కన పెట్టుకున్నాను. ఎందుకంటే రాజు కూడా అంకారావ్ టైపే. కానీ వేరే రూటు. ప్రముఖ సినిమా హీరో 'భయంకర్'కు వీరాభిమాని రాజు. ఆయన 'టౌన్ వైడ్ ఫాన్స్ అసోసియేషన్' సభ్యుడు. నోరు తెరిస్తే భయంకర్ నటించిన, నడుస్తున్న, రావాల్సిన సినిమాల గురించి తప్పితే మాట్లాడ్డు.

"రా గురూ! ఏంటీ మద్రాసు వెళ్లావంట!" అన్నాడు ప్రసాద్.

'అవును గురూ! భయంకర్‌తో ఫోటో కూడా తీయించుకున్నాను' అని చూపించాడు రాజు.

అందరం ఫోటో చూసి ఆనందించాం.

"ఇంకేంటి గురూ విశేషాలు?" అన్నా డెవడో పొరపాట్న.

ఒక పావు గంట సేపు మాట్లాడాడు. ఏం మాట్లాడాడో గుర్తు లేదు. ఒక మాట మటుకు ఎక్కువ సార్లు వాడాడు. 'భయంకర్, భయంకర్, భయంకర్!!'

ఇలా సభ దారి తప్పడం అంకారావుకు ఏ మాత్రం నచ్చలేదు. అంకారావ్ పేకపత్నీవ్రతుడు మరి! తీవ్రంగా తన అభ్యంతరాన్ని తెలిపాడు. "రేయ్ రాజా! ఆపు నీ గొడవ! కూసే గాడిదొచ్చి మేసే గాడిదను చెడగొట్టడం అంటేఇదే! ప్రసాద్ డీల్ చెయ్యి" అన్నాడు.

రాజుకు కోపం వచ్చింది. "చెడగొట్టానా? మంచి టైమ్‌లో అడ్డు పడ్డావ్! రామాయణంలో పేకల వేట అంటే ఇదే!"

ఇద్దరూ కాసేపు వాదులాడుకుని సంధి కొచ్చారు. అంకారావు పూల్ పూర్తి చేసేట్టు, తరవాత రాజు తన తీర్థయాత్ర వివరించేట్టు. మళ్లీ ఆట మొదలయ్యింది. అలా రెండు గంటలు గడిచాక నా వంద నోటు పగిలి సగమయింది. నాకు బోర్ కొట్టింది. "ఇక వెళ్తాను గురూ!" అని లేచాను.

ఆ మాట అనగానే అంకారావుతో సహా అందరూ రెచ్చి పొయ్యారు.

"సుబ్బిగా డొచ్చే దాకా ఆగరా. కాసేపట్లో వచ్చేస్తాడు."

"ప్రసాద్, నువ్వెళ్లి వాడికి ఫోన్ చేసి రా రా!"

"శరత్‌గా, పూల్ మధ్యలో లేస్తే పురుగులు పట్టి పోతావ్‌రా!"

"గురూ, నా వల్ల కాదు" అన్నాను. "కళ్లల్లోకి కళావ ర్లొచ్చాయ్. ఇక చాలు!"

అంకారావు వేదాంతంలో పడ్డాడు. "పోనివ్వండ్రా వాణ్ని! పొయ్యే వాడిని ఆపగలమా? ఆట తెలీకుండానే ఇలా ఆడుతున్నాడు. వస్తే ఇంకెన్ని మాటలు మాట్లాడుతాడో!" అన్నాడు.

"సారీ గురూ!" అన్నాను.

"పర్లేదు శరత్! నువ్వు డ్రాప్ చేశావనుకుని ఆడతాం" అన్నాడు అంకారావు విషాదంగా.

"సరే గుడ్ బై గురూ!" అని లేచి డ్రెస్ చేసుకుని రెడీ అయ్యాను. తలుపు దగ్గరి కెళ్లి వెనక్కి చూశాను. నలుగురూ ఈ లోకంలో లేరు. ఇంటికి బయల్దేరాను.

ఆట జోరుగా సాగుతోంది. Ⓟ


## ఉత్తర భారత యాత్రలు

| | | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | Delhi - Shimla - Kulu - Manali - Chandigarh - Delhi | Every Friday | 2,000/- |
| 2. | Delhi - Agra - Jaipur - Delhi (Golden Triangle Tour) | Mon/Wed/Fri (Non-AC) (AC) | 600/- 800/- |
| 3. | Delhi - Jaipur - Ajmer - Pushkar - Fatehpur Sikri-Agra - Mathura - Brindavan - Delhi | Every Monday (Non-AC) (AC) | 800/- 1,000/- |
| 4. | Delhi - Mussorie - Haridwar - Rishikesh - Delhi | Tue/Fri | 500/- |

Fare includes Dormitory accommodation, transport and guide services. We are running, approved LTC tours for Central Government employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi office. LUCKY WINNERS TRAVELLING IN OUR BUSES WILL RECEIVE PRIZES AND MADRAS - SINGAPORE - MADRAS AIR TICKET. Contact our offices at Bangalore Ph : 2262633, Madras Ph : 564864, Hyderabad Ph : 223658, Visakhapatnam Ph : 545565, Bombay Ph. 2624560 for advance reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన గోంగూర, ఆవకాయ పచ్చళ్ళతో తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి / సుప్రభాత్ రెస్టారెంట్లలో లభించును.

**HOTEL SOUTHERN/SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Department of Tourism Govt. of India)

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

| | |
|---|---|
| 18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 5, Phones : 5782932, 5739508 Fax : 011-5751308, | No. 10, Swarnalok Complex, Near Apsara Theatre, Eluru Road, Governorpet, Vijayawada - 520 002. Phones : 572227 & 576624 |